చీరాల డిపోకు రూ.7.40 లక్షల ఆదాయం

చీరాల అర్బన్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చీరాల డిపో నుంచి పల్నాడు జిల్లా కోటప్పకొండకు నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.7.40 లక్షల ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ జె.శ్యామల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం శనివారం ఉదయం వరకు మొత్తం 45 బస్సులను నడిపినట్లు తెలిపారు. స్పెషల్ బస్సుల్లో ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించారన్నారు. ఆర్టీసీ సిబ్బంది అందరని సమన్వయం చేసుకుంటూ స్పెషల్ బస్సులను నడిపారన్నారు. అందరి కృషితో విజయవంతంగా బస్సులను నడిపామని, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు, 37-1-407/12, 2వ లైను, భాగ్యనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకముందు "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీ బందారు వెంకట నారాయణ, తండ్రి: శ్రీ సుబ్బయ్య, శ్రీమతి బందారు రమాదేవి, భర్త: శ్రీ బందారు వెంకట నారాయణ, హామీదారు: శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి: శ్రీ పెద్దన్న వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 19,81,803/- ... మొత్తంను నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 06.10.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

... 06.03.2024వ తేదీన స్వాధీనపరచుకున్నామని ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

... రూ. 19,81,803/- ...

సెక్షన్ 13(8) ...

స్థిరాస్తి వివరములు:

ప్రకాశం జిల్లా, ... సర్వే నెం.77/4 లోని ఆస్తి. ఐటమ్ నెం-1: విస్తీర్ణం 164.33 చ॥గ॥. ... 24.5 అ॥ ... 26.5 అ॥. ఐటమ్ నెం.2: విస్తీర్ణం 287.06 చ॥గ॥. ... 61.5 అ॥ ... 60.8 అ॥, ... 39 చ॥ ... 45.5 అ॥. హద్దులు: ... ఈ హద్దులలో గల 451.39 చ॥గ॥ స్థలం. టైటిల్ హోల్డర్: శ్రీ బందారు వెంకట నారాయణ, తండ్రి: సుబ్బయ్య.

తేది: 06.03.2024, ప్రదేశం: కలుజువ్వలపాడు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ పెద్దపీట

- నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి పెద్దపీట వేశారని పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. శనివారం పర్చూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ పరిధిలో స్వయం సహాయక సంఘాల వీఓఏలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏలు మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని, నియోజకవర్గంలో మహిళా గ్రూపులకు రుణాలను అందజేసి వారిని సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటూ వారు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు వీఓఏలు కృషి చేయాలని సూచించారు. తాను రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నానని, తన తండ్రి యడం చినరోశయ్య పేరుతో చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి గత కొంత కాలంగా చీరాల చుట్టు పక్కల ప్రాంతాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాని చెప్పారు. ఇకపై పర్చూరు నియోజకవర్గంలో అదే విధంగా కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు వారి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు నగదు అందించి ఆదుకుంటానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీల కన్వీనర్‌లు కఠారి అప్పారావు, బండారు ప్రభాకరరావు, మున్నం నాగేశ్వరరెడ్డి, ఆరు మండలాల వీఓఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వీఓఏలతో మాట్లాడుతున్న సమన్వయకర్త బాలాజీ

వేదిక్ మ్యాథ్స్‌తో పోటీ పరీక్షల్లో విజయం



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న టీఎస్సార్ ఆంజనేయులు, ప్రముఖులు

చినగంజాం: వేదిక్ మ్యాథ్స్ సాధనతో విద్యార్థులు పోటీ పరీక్షలను అతి సులభంగా నెగ్గవచ్చని మాజీ మున్సిపల్ కమిషనర్ టీఎస్సార్ ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆయన వేదిక్ మ్యాథ్య్ అధ్యాపకుడు నరహరి శ్రీహరిరావు రచించిన వేదిక్ మ్యాథ్స్ అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. వేదిక్ మ్యాథ్స్‌లో శిక్షణ తీసుకోవడం ద్వారా కంప్యూటర్ కన్నా వేగంగా ఫలితాలను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కుర్రి రామసుబ్బారావు, వీ రామసుబ్బారావు, టీ సీతారామయ్య, టీ సుబ్బారావు, ఎన్ హరినాథ్, ఎన్ శ్రీనివాసరావు, ఏ శ్రీ రామకృష్ణ, శరభారావు, జీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

చినగంజాం: మండలంలోని సోపిరాల గ్రామంలో శనివారం వేకువ జామున గడ్డివామి దగ్ధమైంది. గ్రామానికి చెందిన దేశంశెట్టి కృష్ణమూర్తికి చెందిన పశువుల మేత కోసం గడ్డివామిని గుర్తు తెలియని వ్యక్తులు తగుల బెట్టారు. ఘటనకు సంబంధించి ఆ రైతుకు సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లుంటుందని అంచనా. దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులు ఆచూకీ తెలియరాలేదు.



తగులబడుతున్న గడ్డివామి

నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

చీరాల అర్బన్: నర్సింగ్ విద్యార్థికి ఫీజు నిమిత్తం రోటరీ క్లబ్ సభ్యులు, న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. స్థానిక రోటరీ కమ్యూనిటి హాలులో జరిగిన కార్యక్రమంలో చీరాల రూరల్ మండలం జాండ్రపేటకు చెందిన బండారు జగదీష్ అనే పేద విద్యార్థి చెరుకుపల్లిలోని శ్రుతి నర్సింగ్ కాలేజీలో ఎంఎస్సీ నర్సింగ్ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థికి ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని విద్యార్థి తండ్రికి డాక్టర్ కావ్య చేతుల మీదగా అందించారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్‌కుమార్, జివై ప్రసాద్, పూర్ణచంద్రరావు, శంకరరెడ్డి, ప్రతాప్, బాల వెంకటేశ్వరరావు, జాలాది కృష్ణ, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న డాక్టర్ కావ్య, రోటరీ సభ్యులు

పెరిగిన రామకోటేశ్వరస్వామి హుండీ ఆదాయం

చినగంజాం: చిన గంజాం లలితా పరమేశ్వరీ రామకోటేశ్వరాలయం హుండీ ఆదాయన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ టీఎస్సార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం లెక్కింపు నిర్వహించారు. శివరాత్రి పండుగను పురస్కరించుకొని స్థాని ఆలయంలో నిర్వహించిన తిరునాళ్లకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో హుండీ ఆదాయం గతం కంటే ఈ ఏడాది రూ.10 వేలు అదనంగా పెరిగింది. మొత్తం రూ 5.34 లక్షలు హుండీ ఆదాయం రాగా గతేడాది రూ.5.23 లక్షలు వచ్చినట్లు నిర్వాహకులు వివరించారు. వీటితో పాటు స్థానిక భక్తులు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అభిషేకాలు ద్వారా రూ.2.11 లక్షలు వచ్చినట్లు వారు తెలిపారు. శివరాత్రికి ఆలయం ఆదాయం సుమారు రూ 7.45 లక్షలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీ శీతారామయ్య, కే రామసుబ్బారావు, వీ రామసుబ్బారావు, ఎస్ హరనాథ్, ఎస్ శ్రీనివాసరావు, టీ సుబ్బారావు, జీ నరసింహారావు, పీ నరేంద్ర, ఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న కమిటీ సభ్యులు